ఉల్కలు

1. బయటి అంతరిక్షం నుంచి పడిపోతున్న రాళ్లు, ఖనిజాలను వేటిగా గుర్తిస్తారు?

జ. ఉల్కలు

2. కొన్ని ఉల్కలు గాలిలోనే మండి అదృశ్యంకాగా, మరికొన్ని భూమిని చేరి ఢీకొట్టి గోతులు ఏర్పరుస్తాయి. వీటినేమంటారు?

జ. ఉల్కాపాతం

3. అంతరిక్షం నుంచి పడే కొన్ని శకలాలు సూర్యుని చుట్టూ పొడవైన దీర్ఘవృత్తాకార కక్ష్యల్లో తిరుగుతుంటాయి. వీటిని ఏమంటారు?

జ. తోకచుక్కలు

4. తోక చుక్కలో ప్రధానమైన భాగాలెన్ని?

జ. ప్రధానమైన భాగాలు 3, అవి 1.కేంద్రకం, 2. తల/కోమా, 3. తోక

5. తోక చుక్క తలలో వెలుగుతూ కన్పించే భాగం?

జ. కేంద్రకం

6. కేంద్రకంలో కన్పించే భాగం?

జ. మురికి మంచు గడ్డ

7. గడ్డ కట్టిన మీథేన్, CO_2 లు ఉండే భాగం?

జ. కేంద్రకం

8. సూర్యునికి మూడు ఆస్ట్రనామిక్ యూనిట్ల దూరం చేరుకున్న తర్వాత కన్పించే తోక చుక్క భాగం?

జ. తల/కోమా

9. తోకచుక్క బృహస్పతి కక్ష్యవరకు చేరినప్పుడు కన్పించేది?

జ. కోమా

10. తోక చుక్క తోక కన్పించే సందర్భం?

జ. తోక చుక్క అంగారక కక్ష్యలోకి చేరి సూర్యునికి దగ్గరగా వచ్చినప్పుడు

11. తోక చుక్క తోక పొడవు ?

జ. 20 నుంచి 30 మిలియన్ కిలోమీటర్లు

12. సూర్య కుటుంబంలో మొత్తం ఎన్ని తోకచుక్కలున్నట్లు అంచనా?

జ. లక్ష

13. గ్రహ గోళాల్లో అతి పెద్దది?

జ. సెరస్

14. ఇటాలియన్ ఖగోళ శాస్త్రవేత్త పియాజే కనుగొన్న గ్రహ గోళం?

జ. సెరస్

15. అంగారక, బుధ గ్రహాల మధ్య ఉన్న గ్రహ గోళం?

జ. ఇంకారస్

16. అంగారక, శని గ్రహాల మధ్య ఉన్న గ్రహ గోళం?

జ. హిడా

17. డిసెంబర్ 22 నుంచి జనవరి 19 వరకు కన్పించే రాశి చక్రం?

జ. మకరం

18. కవలలుగా పిలిచే మిథున రాశి ఏ నెలలో వస్తుంది?

జ. మే 21 నుంచి జూన్21 వరకు

19. సూర్యుని చుట్టూ గ్రహాల మాదిరి తిరిగే వస్తువులు?

జ. ఆస్టరాయిడ్స్

20. ధ్రువనక్షత్రం భూమికి సాపేక్షంగా మారకుండా ఉండడానికి కారణం?

జ. అది భూమి భ్రమణాక్షంపై ఉండడం వల్ల

21. నక్షత్రాలు స్వయం ప్రకాశకాలుగా ఉండి ఉష్ణం, కాంతిని విడుదల చేయడానికి కారణం?

జ. కేంద్రక చర్య వల్ల

22. కంటితో మనం చూసే నక్షత్రాల సంఖ్య సుమారుగా?

జ. 3000

23. గ్రహాలు కాంతిని విడుదల చేస్తున్నట్లు కనిపించడానికి కారణం?

జ. తమ మీద పడిన కాంతిని, ఉష్ణాన్ని పరావర్తనం చేయడం వల్ల

24. హేలీ శాస్త్రవేత్త కనుగొన్న హేలీ తోకచుక్క 1986లో కన్పించింది. అది మళ్లీ ఎప్పుడు కనిపిస్తుంది?

జ. 2062వ సంవత్సరంలో